# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

గురువారం 13, జూన్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ





# మళ్లీ వస్తా...!



**పనుల్లో పురోభివృద్ధి లేకపోతే చర్యలు తప్పవు...!!**

- నాణ్యత లోపించినా ఊరుకునేది లేదు
- మున్నేరు ఆర్సీ వాల్స్ సందర్శనలో అధికారులతో మంత్రి పొంగులేటి

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఇప్పటికే నాలుగు నెలల ఆలస్యం అయింది.... ఆర్సీ వాల్స్ నిర్మాణ పనులను వేగవంతం చేయండి.... ఇందుకోసం ప్రతిభావంతులైన వర్కర్లను నియమించి పనుల్లో లోపాలు తలెత్తకుండా చూడండి.... పది రోజుల్లో మళ్లీ వస్తా.... పనుల్లో పురోభివృద్ధి లేకపోతే చర్యలు తప్పవు.... నాణ్యత లోపించినా ఊరుకునేది లేదంటూ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులతో పేర్కొన్నారు. దానవాయిగూడెంలో మిగతా 2లో..





# కరెంట్ మంచిగా వస్తుందా?

2

**ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం ఎలా ఉంది?**

- బస్సులో ప్రయాణించి మహిళలతో ముచ్చటించిన డిప్యూటీ సీఎం భట్టి

## పర్ణశాల మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్డులో

# క్లోరిన్ గ్యాస్ లీక్

- పరుగులు తీసిన స్థానిక ప్రజలు
- ఊపిరాడక పలువురికి అస్వస్థత

3



# సాగునీటి ప్రాజెక్టుల్లో వేగం పెంచాలి

**సమీక్ష సమావేశంలో మంత్రుల ఆదేశం**

4






# కరెంటు మంచిగా వస్తుందా?

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

కరెంటు మంచిగా వస్తుందా? ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ఎలా ఉంది? ఎన్నిసార్లు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు? అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు బుధవారం సాయంత్రం ఖమ్మం పాత బస్టాండ్ నుంచి బోనకల్లు మండలం జగన్నాధపురం వరకు సామాన్యుడిలా ప్రయాణం చేస్తూ స్థానికులను పలు అంశాలపై ఆరా తీశారు. సామాన్యుడిలా టికెట్ కొనుక్కొని పల్లె వెలుగు బస్సులో డిప్యూటీ సీఎం ప్రయాణించడం అందరినీ దృష్టిని ఆకర్షించింది. నాగులవంచ గ్రామానికి చెందిన జానమ్మ, అనంతమ్మ లతో డిప్యూటీ సీఎం ముచ్చటించారు. డిప్యూటీ సీఎం ప్రశ్నలకు వారు ఇరువురు స్పందిస్తూ 'బడి, గుడి,, పేరంటాలకు ఉచితంగా బస్సులో వెళ్లడం మూలంగా డబ్బులు మిగులుతున్నాయి, ఆర్థికంగా కొంత వెసులుబాటు కలుగుతోంది' అని వారు సంతోషంగా సమాధానం ఇచ్చారు. ఈ క్రమంలో ఉచితంగా ప్రయాణం చేసే మహిళలకు జారీ చేస్తున్న జీరో టికెట్ల విధానం గురించి కండక్టర్ శైలజను డిప్యూటీ సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికంగా మీడియాతో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పలు అంశాలు వెల్లడించారు. ఫ్రీ బస్సులు వాడుకుంటున్న మహిళలు చాలా సంతోషంగా ఉన్నారు ఆని భట్టి విక్రమార్క తెలిపారు. మహిళలకు రాష్ట్రంలో ఉచిత ప్రయాణం అమలు చేయడం వల్ల ఆర్టీసీ బలోపేతం అవుతున్నది, కొత్తగా 300 పైగా బస్సులు కొనుగోలు చేశారు. అంతేకాకుండా ఆర్టీసీ విస్తరణకు దోహదపడుతున్నది భట్టి విక్రమార్క అన్నారు. సీతారామ ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో ప్రయాణికుల



సంఖ్య బస్సుల్లో పెరిగినందున కొత్త బస్సులు కావలసిన అవసరం ఏర్పడుతున్నది డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వివరించారు. స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు రుణాలు ఇప్పించి వారితో బస్సులు కొనుగోలు చేయించి వాటిని ఆర్టీసీలో పెట్టాలన్న ఆలోచన చేస్తున్నామని తెలిపారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో 92 శాతం ఉన్న బలహీన వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా మా ప్రభుత్వ పనితీరు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం పాత బస్టాండ్ లో పాతర్లపాడు గ్రామానికి వెళ్లే బస్సును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు.

ఎన్నికల్లో ఇచ్చిన 6 హామీల మేరకు అధికారంలోకి వచ్చి అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన గంటలోపే ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని మహిళలకు ప్రారంభించాము అన్నారు . ప్రతినెల రూ.300 కోట్లకు పైగా మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్న డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీకి చెల్లించడం వల్ల ఆ సంస్థ బలోపేతం అవుతున్నది అన్నారు. కొత్త బస్సుల కొనుగోలు ఆర్టీసీ విస్తరణకు ఉచిత బస్సు పథకం ఎంతగానో దోహదపడుతున్నది గత ప్రభుత్వంలో ఆర్టీసీ ఉంటుందా? మూసివేస్తారా? అమ్మి వేస్తారా? ప్రతినెల జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా ఉండేది కాదు. ఆర్టీసీ అమ్మేస్తారన్న వార్తలు కూడా వచ్చాయి అలాంటి దుస్థితిలో ఉన్న ఆర్టీసీని ఉచిత ఆర్టీసీ పథకం ద్వారా ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వంలో ఆర్థికంగా బలోపేతం చేశాము అని తెలిపారు. ఆర్టీసీ ఉన్న అప్పులపై వడ్డీ రేట్లు తగ్గించడానికి ఆలోచన చేస్తున్నాము బీఆర్ఎస్ నాయకులకు మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయడం ఇష్టం లేనట్టుగా ఉంది అందుకే ఉచిత ఆర్టీసీ బస్సు పథకం నడవదంటూ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శలు చేశారు. ఈ రూట్లల్లో బస్సుల అవసరం ఉన్నాయా కూడా సర్వే చేయిస్తున్నాము. గత పాలకులు ఏడు లక్షల కోట్ల పైగా అప్పులు చేసి రాష్ట్ర ప్రజలపై భారం మోపారు ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ సంపద సృష్టించి ఆ సంపదను ప్రజలకు పంచడానికి మా ప్రభుత్వం అడుగులు వేస్తున్నది అని తెలిపారు.గత ప్రభుత్వం ఉద్యోగులకు ప్రతి నెల 15 తర్వాతనే వేతనాలు ఇచ్చేది మేము అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే ఉద్యోగులకు ఒకటో తారీఖున వేతనాలు ఇస్తున్నాము. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలో ఐదు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేస్తున్న వాటి ద్వారా కోట్ల మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారు, ఇది బిఆర్ఎస్ నాయకుల కంటికి కనబడటం లేనట్టుంది కళ్ళు లేని కబోదులుగా మాట్లాడటం విడ్డూరంగా ఉన్నది అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, జిల్లా కలెక్టర్ గౌతమ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పది రోజుల్లో మళ్లీ వస్తా...!

(మొదటిపేజీ తరువాయి..)

మున్నేరు ఆర్సీ వాల్స్ నిర్మాణ పనులను మంత్రి పొంగులేటి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ్ సురభి, ఆర్డీవో గణేష్ తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ.... యుద్ధప్రాతిపదికన పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైతే ఫుల్ టైం నిర్మాణ పనులను చేపట్టి త్వరగా పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ అధికారులు మున్నేరుకు ఇరువైపులా ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి ఇరిగేషన్ అధికారులకు అప్పగించాలని సూచించారు. గోళ్లపాడు సైడ్ డ్రైన్ల మాదిరిగా మున్నేరు సైడ్ డ్రైన్ లను నిర్మించాలని ఆదేశించారు. స్టార్టింగ్ పాయింట్ ఎండింగ్ పాయింట్ లను గుర్తించి సైడ్ డ్రైన్ ల నిర్మాణ పనులను చేపట్టాలని, తద్వారా మురికి నీరు మున్నేరులో చేరకుండా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రామ్మూర్తి నాయక్, రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్లెం వెంకట్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంగా మారిన మధిర మండలంలోని పలు ప్రధాన రహదారి

- **నిద్ర వ్యవస్థలో ఆర్ అండ్ బి అధికారులు-ప్రజా ప్రతినిధులైన మరమ్మతులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి**







**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర మున్సిపాలిటీ పరిది లోని ఇల్లెందులపాడు, రాయపట్నం వద్ద మధిర నుండి విజయవాడకు, ఇటు నందిగామ వైపుగా వెళ్లే ఆర్ అండ్ బి ప్రధాన రహదారులు ప్రమాదకరంగా మారాయి. ఆర్ అండ్ బి రోడ్ లో పలుచోట్ల రోడ్డు మధ్యన గుంతలతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు. ఎన్నిసార్లు ఆర్ అండ్ బి అధికారులకు విన్నవించిన కాలయాపన చేస్తూవస్తున్నారే తప్ప ఏనాడు ఈ మార్గమధ్యంలో ఉన్న గుంటలు పూడ్చే నాధుడే కనపడలేదు అంటూ ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి వెంట ప్రయాణిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు చోద్యం చూస్తున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. వెంటనే ఆర్ అండ్ బి అధికారులు రోడ్లు మరమ్మత్తులు నిర్వహించాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం..లీగల్ సర్వీస్, హ్యూమన్ రైట్స్

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కోట వెంకట్ మాట్లాడుతూ బడిలో ఉండాల్సిన పిల్లలు ఆటపాటలతో గడపాల్సిన పిల్లలందరికీ విద్య,ఆరోగ్యం పొందే హక్కు ఉంది.తల్లిదండ్రులు చనిపోవడంతో పిల్లలు అనాధలు కావడం, కుటుంబం పేదరికం, నిరక్షరాస్యత తదితర కారణాలవల్ల బాల కార్మికులు గా మారుతున్నారు. హోటల్లో,రైల్వే స్టేషన్లో వీధుల్లో బాల కార్మికులుగా కనిపిస్తున్నారు. భిక్షాటన చేస్తున్నారు. కొంతమంది చెడు వ్యసనాలకు బానిసలై, దొంగతనాలు హత్యలకు పాల్పడుతున్నారు. బాల కార్మికుల సంక్షేమానికి




కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. బడికి వెళ్లాల్సిన బాల్యం బందీగా మారుతుంది చితికిపోయిన బతుకులు, మెతుకుల కోసం జీవిత పోరాటం చేస్తున్నారు. ఇటుకలు మోస్తూ, బిక్షం ఎత్తుకుంటూ కలుపుతీస్తూ, పెయింటింగ్ వేస్తూ,పశువులను కాస్తూ, బతుకును వెల్లదీస్తున్నారు ఇలాంటి పరిస్థితుల్లో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలోహెచ్.ఆర్.ఎఫ్ రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ కన్నెపోగు వెంకటేశ్వర్లు(కె.వి.ఆర్),పి.యల్.వి నిస్సి హరిణి పాల్గొన్నారు.

# పర్ణశాల మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్డులో క్లోరిన్ గ్యాస్ లీక్

**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** పర్ణశాల క్రాస్ రోడ్డు వద్ద గల మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ లో బుధవారం మధ్యాహ్నం క్లోరిన్ గ్యాస్ లీక్ అవడంతో ఆ చుట్టుపక్క ప్రాంతమంతా క్లోరిన్ గ్యాస్ వ్యాపించింది దీంతో స్థానిక పర్ణశాల క్రాస్ రోడ్డు వద్ద , ముసలమడుగు గ్రామంలో గల ప్రజలు పరుగులు తీశారు ఈ గ్యాస్ లీక్ అయి వాయువులు కలిసి పోవడంతో ఆ గాలిని పీల్చిన అనేకమంది అస్వస్థకు గురయ్యారు. మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్డు వద్ద విధులు నిర్వహిస్తున్న నల్లపు కళ్యాణ్ అనే కార్మికుడు నీటిలో బ్యాక్టీరియాని నిర్మూలించి నీటిని శుద్ధిపరచడం కోసం ఉపయోగిస్తున్న ఈ క్లోరిన్ గ్యాస్ సిలిండర్ అయిపోయిన క్రమంలో దాని స్థానంలో కొత్త క్లోరిన్ గ్యాస్ సిలిండర్ మారుస్తూ ఉండగా క్లోరిన్ గ్యాస్ అయిపోయిన సిలిండర్ కి సంబంధించి వాచర్ ఊడిపోవడంతో దానిలో ఉన్న క్లోరిన్ గ్యాస్ ఒక్కసారిగా లీక్ అయింది దీంతో సిలిండర్ మార్చే ఆ కార్మికుడు ప్రమాదాన్ని గమనించి అక్కడి నుండి బయటకు పరుగులు తీసి స్థానిక ఆసుపత్రిలో చేరాడు గ్యాస్ సిలిండర్ వాచర్ ఊడిపోగా దాన్ని నిలుపుదల చేసే పరిస్థితి కూడా లేకపోవడంతో దానిలో ఉన్న కొద్ది మాత్రం గ్యాస్ ఆ ప్రాంతమంతా వ్యాపించింది దీంతో చుట్టుపక్కల వారికి కళ్ళు మంటలు శ్వాస ఆడక పోవడంతో ఆ ప్రాంతం ప్రజలంతా పర్ణశాల , రాళ్ల గూడెం గ్రామాల వైపు పరుగులు తీశారు అనేకమంది



లీకైన గ్యాస్ వాయువుని పేల్చడంతో ఊపిరితిత్తుల సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడగా మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్డుకి అతి సమీపంలో ఉన్న నక్క తిరుపతమ్మ అనే మహిళ బట్టలను తీసి లోపల పెడదామని వెళ్లిన క్రమంలో లీకైన క్లోరిన్ గ్యాస్ ని పీల్చడంతో తీవ్ర అస్వస్థకు గురై నోటి నుండి ముక్కు నుండి రక్తస్రావం జరిగింది కుటుంబీకులు వెంటనే ఇది గమనించి గ్యాస్ వ్యాపించని ప్రాంతానికి తరలించారు ఈ క్లోరిన్ గ్యాస్ పీల్చిన అ పరిసర ప్రాంత ప్రజలంతా బెల్లం తిని కొంత ఉపశమనం పొందారు. లి గతంలో ఒకసారి ప్రమాదం జరిగిన జాగ్రత్తలు పాటించని మిషన్ భగీరథ అధికారులు లి గత ఏడాది క్రితం ఇదే మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్జ వద్ద క్లోరిన్ గ్యాస్ లీక్ అవ్వడంతో ఆ ప్రాంతమంతా వ్యాపించి ఏకంగా రెండు గ్రామాల ప్రజలు 8 గంటల పాటు ఆ గ్రామాన్ని ఖాళీ చేసి సురక్షిత ప్రాంతానికి తరలి వెళ్లే పరిస్థితి ఏర్పడింది అప్పట్లో నిండు సిలిండర్ లీక్ అవడంతో సిలిండర్ లో ఉన్న గ్యాస్ అంతా అయిపోయే వరకు సుమారు 8 గంటల పాటు ప్రాంతమంతా క్లోరిన్ గ్యాస్ వాయువుతో నిండిపోగా ఆ పరిసర ప్రాంతంలో మొక్కలు చెట్లు పూర్తిగా ఎండిపోయాయి పక్షులు జీవరాసులు ఆ ప్రాంతం నుండి దూరంగా వెళ్లిపోయాయి అప్పుడు కూడా స్థానిక ప్రజలు తొందరగా ఈ పరిస్థితిని గమనించి బయటికి వెళ్లిపోవడంతో ప్రాణ నష్టం జరగలేదు బుధవారం జరిగిన ఈ గ్యాస్ లీకేజీ కూడా పగటిపూట జరగడంతో ప్రజలు వెంటనే సమాచారం తెలుసుకొని జాగ్రత్త పడటంతో పెను ప్రమాదమే తప్పింది ఇదే గ్యాస్ లీకేజీ స్థానిక ప్రజలు రాత్రిపూట నిద్రిస్తున్న సమయంలో జరిగి ఉంటే అనేకమంది ప్రాణాలు గాలిలో కలిసి పోయావని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఒకసారి ప్రమాదం జరిగిన మిషన్ భగీరథ అధికారులు మాత్రం నిర్లక్ష్యాన్ని మాత్రం వేయటం లేదని స్థానిక ప్రజలు ప్రాణాలలో చెలగాటం ఆడుతున్నారని ఈ క్లోరిన్ గ్యాస్ సిలిండర్ మార్చే సమయంలో అనేక భద్రతా చర్యలు రక్షణ చర్యలు చేపట్టవలసి ఉందని నిపుణులు సమక్షంలో ఈ పనులు చేపట్టవలసి ఉన్న అధికారులు సంబంధిత కాంట్రాక్టర్ బాధితరహితంగా వ్యవహరించడంతోనే ఇలాంటి ప్రమాదాలు మళ్లీమళ్లీ జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అధికారులు ఇప్పటికైనా పటిష్ట భద్రత చర్యలు చేపట్టకపోతే మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్డుని జనావాసాలు లేని దూర ప్రాంతంలో మార్చాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఉన్నత విద్య ప్రమాణాలతో సర్కారు బడులకు పెద్దపీట



**మధిర కరటం న్యూస్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర చరిత్ర లో మొట్ట మొదటి సారిగా ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభమైన మొదటి రోజే పిల్లలకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం హర్షించదగ్గ విషయమని మండల కాంగ్రెస్ నాయకులు వంశీ కృష్ణ పేర్కొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రవంత్‌రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సారథ్యంలో ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్య ప్రమాణాలతో విద్యార్థులకు విద్యను అందించేందుకు అనేక మౌలిక సదుపాయాలకు కార్యాచరణ రచించారు. ఇందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా పాఠశాల ప్రారంభం రోజునే పాఠ్య పుస్తకాలను అందించడం అందుకు నిదర్శనం అని తెలిపారు. అనంతరం మండల పరిధిలోని చిలుకూరు ప్రభుత్వ పాఠశాలలో ఈరోజు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వూట్ల రాధాకృష్ణ, ఏఏపి కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు సుధాకర్, మల్లెల శ్రీను, కళావతి, భూలక్ష్మి, సుజాత పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల పై సదస్సు కరపత్రాల ఆవిష్కరణ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** రిజర్వేషన్ల చరిత్ర, దాని నేపథ్యం, రిజర్వేషన్ల అమలు, జరుగుతున్న తీరు తీరు తెన్నులు, నేడు ఆ రిజర్వేషన్లు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లు అంశంపై ఈనెల 15వ తేదీన ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న సదస్సును పురస్కరించుకొని రూపొందించిన కరపత్రాలను బుధవారం ఖమ్మం నగరంలోని జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేదిక చైర్మన్ డాక్టర్ కేవి.కృష్ణారావు, కన్వీనర్ షేక్.నజీమాలు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీలు, మైనార్టీలకు బదులుగా అగ్రవర్ణాలకు కూడా రిజర్వేషన్లను ప్రసాదిస్తూ అసలు రిజర్వేషన్ ఉద్దేశాన్ని నీరుగారుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక సాధికారిత కోణంలో రిజర్వేషన్లు ఆవిర్భవిస్తే ... పాలకులు ఆర్థిక ప్రతిపాదికనా రిజర్వేషన్ల అంశాన్ని చూడటం సమంజసం కాదన్నారు . కులగణన కార్యక్రమాన్ని చేపట్టిన అనంతరం బీసీ లకు వారి జనాభా దామాషా అనుసరించి , అందరికీ ఆమోద యోగ్యమైన రీతిలో స్తానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లను ప్రకటించి అమలు చేయాలని సూచించారు. ఈనెల 15వ తేదీన శనివారం ఉదయం 10గంటలకు స్థానిక ఐఎంఏ హాలులో ఈ రిజర్వేషన్లు అంశంపై నిర్వహించనున్న సదస్సులో పలువురు ప్రముఖులు పాల్గొని రిజర్వేషన్ల గురించి వివరిస్తారని తెలిపారు. ఈ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో కన్వీనర్లు జంగిపల్లి రవి, రవీందర్ నాయక్, వీరనారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఝాన్సీ, వేదిక నాయకులు పాషా, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

# కాచనపల్లిలో పోడు భూముల ఆక్రమణను నిలిపివేయాలి

- **సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ**

**సోలం సతీష్, కెరటం న్యూస్ ప్రతినిధి**

గత కేసీఆర్ ప్రభుత్వం హరితహారం పేరుతోటి ఆదివాసీలకు, దళితులకు జీవనాధారమైన పోడు భూములను ఆక్రమించింది. చట్టం విరుద్ధంగా వ్యవహరించింది. ఆనాడు కాంగ్రెస్ కెసిఆర్ ప్రభుత్వం వైఖరిని తీవ్రంగా వ్యతిరేకించింది. న్యూ డెమోక్రసీ నిర్వహించిన ఉద్యమాలలో ఆనాడు భాగస్వామ్యం అయింది. ఎన్నికల ప్రణాళికలో కాంగ్రెస్ పోడు భూములకు పట్టాలు ఇస్తానని, పోడు భూముల అక్రమనకు పూనుకోనని ప్రకటించింది. ఈరోజు అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోడు సాగుదారులపై ఫారెస్ట్ వారిని ఉసిగొలుపుతున్నది ఇందులో భాగంగానే కాచినపల్లి గ్రామంలో గిరిజనుల దళితుల భూములను ఆక్రమించుకోవడానికి ఫారెస్ట్ వారిని భూముల పైకి పంపించి పోడు సాగుదారుల వ్యవసాయాన్ని నిలుపుదల చేసింది. భూములలో మొక్కలు పెట్టడానికి పూనుకున్నది. అడవిహకుల పత్రాలు ఉన్న భూములు కూడా సేద్యం చేయకుండా నిలుపుదల చేసింది. గత కెసిఆర్ ప్రభుత్వం లాగానే పేద రైతాంగాన్ని, ఏజెన్సీలోని భూమి





నుండి బేతాకలు చేస్తున్నది. ఆదివాసీలను పోడు వ్యవసాయదారులను భూ అక్రమన దారులుగా చిత్రీకరించి దుష్ప్రచారం చేస్తున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా లేకుండా వ్యవహరిస్తున్నది. ఈ వైఖరిని ఇప్పటికైనా ప్రభుత్వం మానుకోవాలి లేనియెడల గత ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని స్పష్ట పరుస్తున్నాం. కాంచనపల్లిలో భూముల ఆక్రమణను నిలుపుదల చేయాలని ఫారెస్ట్ వారి వైఖరిని వ్యతిరేకిస్తూ గ్రామంలో సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో 300 మంది ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు మాట్లాడుతూ పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, పోడు భూముల ఆక్రమనను నిలుపుదల చేయాలని, పోడు సాగుదారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని , కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పోడు సాగు దారులకు గతంలో ఇచ్చిన వాగ్దానాలను ఉల్లంఘించి కాంగ్రెస్ జిల్లావ్యాప్తంగా అనేక గ్రామాలలో ఫారెస్ట్ వారిని పోడు సాగుదారులపైకి భూముల ఆక్రమనకు పూనుకుంటున్నారు. ఈ వైఖరిని ప్రభుత్వం తక్షణమే మానుకోవాలని డిమాండ్ చేశారు, లేనియెడల ప్రజా ఉద్యమాలు త్రివర్తనమవుతాయని హెచ్చరించారు. అనంతరం ఫారెస్ట్ అధికారులను కలిసి పోడు భూముల ఆక్రమణలు నిలుపుదల చేయాలని రిప్రజెంట్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆళ్లపల్లి మండల కార్యదర్శి పుణెం రంగన్న , కిషన్, యనగంటి రమేష్, లాజర్, చిరంజీవి, వీరన్న, పుణెం సత్యం, యసరపు వెంకన్న , బన్సి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలకు పరిష్కారం

# ప్రజా ఉద్యమాలే !

- ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే పోరాటాలకు సిద్ధం కావాలి.
- ప్రతి పార్టీ సభ్యుడు ఒక సైనికుడిలా పనిచేయాలి.
- సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు




**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి:** ప్రజా సమస్యల పరిష్కారానికి రాబోయే కాలంలో ప్రతి సభ్యుడు ఒక సైనికుడిలా పని చేయాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు.  సిపిఎం పార్టీ వైరా పట్టణ సభ్యుల రాజకీయ శిక్షణా తరగతులు స్థానిక మదు విద్యాలయంలో రెండవ రోజు జరిగినవి. ఈ రాజకీయ తరగతులకు పార్టీ వైరా పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. బుధవారం పార్టీ నిర్మాణం క్లాసును పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు బోధిస్తూ నూతనంగా ఏర్పడిన ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజలను కూడగట్టి ప్రజా ఉద్యమాలు బలోపేతం చేయాలని అన్నారు. అధికారమే లక్ష్యంగా ప్రజలను అనేక భ్రమలు కల్పించి, ప్రలోభాలకు లోనుచేసి ప్రజలను మోసం చేయాలనీ చూస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. ప్రతి సభ్యుడు ప్రజా సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం ప్రజల్లో ఉండి పని చేయాలని కోరారు. నూతన ఆర్థిక విధానాలు క్లాస్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చలమల విఠల్ బోధించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, రూరల్ కార్యదర్శి తోట నాగేశ్వరావు, పట్టణ నాయకులు బోడపట్ల రవీందర్, మల్లెంపాటి రామారావు, బొంతు సమత, హరి వెంకటేశ్వరరావు, కొంగర సుధాకర్, గుడిమెట్ల రజిత, అనుమోలు రామారావు, రాచబంటి బత్తీరన్న, గుడిమెట్ల మోహన్ రావు, గుమ్మా నర్సింహారావు, సంక్రాంతి నరసయ్య, బెజవాడ వీరభద్రం, సంక్రాంతి పురుషోత్తం, తోట కృష్ణవేణి, మాడపాటి రామారావు, పారుపల్లి చంద్రశేఖర్ బాబు, షేక్ జమాల్ సాహెబ్, కురుగుంట్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టుల్లో వేగం పెంచాలి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

సాగునీటి ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఖమ్మం కలెక్టరేట్ లో సాగు నీటిపారుదల, విద్యా శాఖల ప్రగతిపై రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రపంచంతో పోటీపడే విధంగా ఖమ్మం జిల్లా ను అద్భుతంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం పనిచేయాలన్నారు. ఉద్యోగులు పారదర్శకంగా, జవాబుదారీగా వ్యవహరించాలన్నారు. వ్యవసాయ ఆధారితమైన ఖమ్మం జిల్లాలో వ్యవసాయాన్ని బలోపేతం చేసుకోవడం వల్ల ఆర్థిక వనరులు పెరుగుతాయన్నార వ్యవసాయానికి కావాల్సిన సాగు నీరు అందించే ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల ప్రగతి, వాటికి కావాల్సిన నిధులు, పూర్తయ్యే గడువును అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఉన్న మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, ఎన్ఎస్పీ కెనాల్స్, సీతారామ ప్రాజెక్ట్, మధ్య తరహా, చిన్న తరహా పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి క్యాలెండరు తయారు చేసుకుని ఆ ప్రణాళిక ప్రకారంగా ముందుకు వెళ్లాలన్నారు. మొదటగా ఆరు నెలలో పూర్తయ్యే ప్రాజెక్టులు,ఏడాది లోపు పూర్తయ్యే ప్రాజెక్టులు, రెండు సంవత్సరాల్లో పూర్తి చేసుకునే ప్రాజెక్టులకు సంబంధించి క్యాలెండర్ తయారు చేసుకుని నిర్ణిత గడువులోగా పూర్తయ్యేలా లక్ష్యం పెట్టుకొని పని చేయాలన్నారు. జిల్లాలో కొన్నిచోట్ల చిన్న తరహా సాగునీటి ప్రాజెక్టులకు అన్ని అనుమతులు ఉన్నప్పటికీ ఇప్పటికీ పనులు మొదలు కానీ (ఉదాహరణకు పంద్రేగుపల్లి) ప్రాజెక్టుల పనులను సత్వరం ప్రారంభించేందుకు చర్యలు





తీసుకోవాలన్నారు. జిల్లా నుంచి వృధాగా సముద్రంలోకి నీరు వెళ్లకుండా ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకొని సద్వినియోగం చేసుకొని వాడుకునే విధంగా సాగునీటి పారుదల శాఖ అధికారుల పనితీరు ఉండాలన్నారు.

ప్రభుత్వం విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఉపముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో ఎంత అవసరమైతే అంత నిధులు కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్ర చరిత్రలోనే ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభమైన మొదటి రోజున విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ ఇచ్చింది  ఈ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మాణం చేయడానికి ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో నిధులు కేటాయించామన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ దేశానికి  ఒక మోడల్గా అద్భుతంగా  నిర్మాణం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లాలో రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం కొరకు రెవెన్యూ అధికారులు వెంటనే భూములను గుర్తించాలన్నారు. ఏడాదిలోగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖల ద్వారా అందిస్తున్న ఓవర్సీస్ స్కాలర్షిప్ సంఖ్యను మరో వందకు పెంచాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

సమీక్షలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి సమస్యలు అధిగమించాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగుకు వచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అగ్రిమెంట్ ప్రకారం పనుల పూర్తికి అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యకు ఎన్ని నిధులైన ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పట్టుదలతో ఉందన్నారు.

సమీక్షలో రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, పాలేరుకు సంబంధించి 20 కోట్ల ఖర్చుతో 18 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించవచ్చన్నారు. సీజన్లో ప్రస్తుతమున్న సాగునీటి ప్రాజెక్టుల మరమ్మత్తులు, చిన్నచిన్న పనులు పూర్తి స్థాయిలో చేసి, వాటి పూర్తి సామర్థ్యంతో చిట్ట చివరి ఆయకట్టుకు నీరందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సంవత్సరం చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధన అభివృద్ధి పరచాలన్నారు. ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా అన్ని సౌకర్యాలు కల్పన దిశగా చర్యలు వేగం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం కల్గించి, నమోదులు పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతి, విద్యా శాఖలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలచే పాఠశాలల అభివృద్ధి పనులు, ప్రభుత్వ పాఠశాలల్లో నమోదులు పెరిగేలా చేపడుతున్న చర్యల గురించి వివరించారు.

ఈ సమావేశంలో సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్, ఉపముఖ్యమంత్రి ఓఎస్డీ కృష్ణ భాస్కర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, డిఇఓ సోమశేఖరశర్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పశుసంవర్ధ శాఖ అధికారికి  వినతిపత్రాన్ని అందజేసిన యాదవ సంఘం నాయకులు

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు యాదవ్ ఆధ్వర్యంలో మహబూబాద్ జిల్లా యాదవుల నగదును తిరిగి చెల్లించాలని జిల్లా పశుసంవర్ధ శాఖ అధికారి సుధాకర్ నుంచి బుధవారం మహబూబాబాద్  కలెక్టర్ కార్యాలయంలో కలిసి  వినతి పత్రం అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో  యాదవులు గొర్రెల కోసం చెల్లించిన నగదును  తిరిగి చెల్లించవలసిందిగా తెలంగాణ యాదవ మహాసభ జిల్లా కమిటీ మరియు జిల్లా యాదవుల తరపున తమని వేడుకుంటున్నామని ఇట్టి విషయం పైన గతంలో చాలాసార్లు  కలిసి మీ దృష్టికి తీసుకో రావడం జరిగిందని ఇట్టి నగదు విషయం



పైన మా యాదవులు వడ్డీకి తెచ్చి బంగారం బంగారం తాకట్టు పెట్టి తీసుకొచ్చి కట్టినవని వడ్డీలు కట్టలేక మా యాదవులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని ఇట్టి విషయంపై ఏ విధమైనటువంటి స్పష్టత రాలేదని దయచేసి  మా యాదవుల నందు దయవుంచి ఈ యొక్క విషయాన్ని  ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి యాదవులకు నగదును చెల్లించే విధముగా త్వరగా పరిష్కరించాలని జిల్లా యాదవుల తరుపున మరియు తెలంగాణ యాదవ మహాసభ జిల్లా కమిటీ తరఫున జిల్లా పశువు సమర్ధశాఖ అధికారికి సుధాకర్ గారికి సూత్రపు రాజు యాదవ్ వినతిపత్రం రూపంలో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నసర్ల బాబురావు యాదవ్ పట్టణ అధ్యక్షులు పెరుగు వేణు యాదవ్, పట్టణ కార్యదర్శి పెద్ద బోయిన రవి యాదవ్, జిల్లా విలేకరుల సంఘం కన్వీనర్ మధు యాదవ్ నూకల రాకేష్ యాదవ్    గుమాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు...

# మధిర నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా

- కొదుమూరు వందనం లిఫ్ట్ ఇరిగేషన్ కు 25 కోట్లు మంజూరు
- ఇల్లు లేని పేదలకు త్వరలో ఇందిరమ్మ ఇండ్లు
- రూ.4 కోట్లతో వందనం గ్రామంలో రోడ్డు పనులకు శంకుస్థాపన
- వారంలో రెండు రోజులు నియోజకవర్గంలో పర్యటిస్తా
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**చింతకాని, కెరటం న్యూస్ :** ప్రతినిమిషాన్ని సద్వినియోగం చేసుకుని మధిర నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. బుధవారం మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం వందనం గ్రామంలో నాలుగు కోట్ల రూపాయలతో వందనం-



పుట్టకోట గ్రామాల మధ్యన బీటీ రోడ్డు నిర్మాణానికి వందనం గ్రామం వద్ద శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. చింతకాని మండలం రైతుల సాగునీటి సమస్యను పరిష్కరించడా నికి 25 కోట్ల రూపాయలతో కోధుమూరు-వందనం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును మంజూరు చేసినట్లు తెలిపారు. ఎన్ఎస్పిఎల్ నీళ్ల ద్వారా రైతుల పొలాల్లో ఈ ప్రాజెక్టు ద్వారా కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుందని వెల్లడించారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు త్వరలోనే టెండర్లు పిలువనున్నట్లు వెల్లడించారు. ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని చెప్పారు.వారంలో రెండు రోజులు మదిర నియోజకవర్గంలో పర్యటన చేసి అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తామని చెప్పారు. మిగతా ఐదు రోజులు మధిర శాసనసభ్యుడిగా డిప్యూటీ సీఎంగా రాష్ట్ర పాలనలో భాగస్వామ్యం అవుతూ మిగత జిల్లాల్లో పర్యటిస్తూ రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో భాగస్వామిని అవుతానని చెప్పారు. అనంతరం రూ.2కోట్ల 70 లక్షలతో చింతకాని మండలం రేపల్లెవాడ నుంచి ఎన్ఎస్పి కెనాల్, రూ.5 కోట్ల 60లక్షలతో రేపల్లెవాడ నుంచి నేరడ, ఆరు కోట్ల రూపాయలతో పాతర్లపాడు నుండి గోవిందపురం వరకు బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. నిర్దేశిత గడువులోగా ఈ పనులను పూర్తి చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విపీ గౌతమ్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, ఎంపీపీ పూర్ణయ్య కాంగ్రెస్ నాయకులు అంబటి కూరపాటి కిషోర్ మడిపల్లి భాస్కర్ కొప్పుల గోవిందరావు ఆవుల నాగేశ్వరరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మండల మహిళా అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, అధికారులు పాల్గొన్నారు.

# ఏపీ ఎంసెట్ లో ప్రతిభ చాటిన రేగళ్ల సాయి కౌశిక్ రెడ్డి

- రాష్ట్ర వ్యాప్తం గా 2,60,000 మంది విద్యార్థులు పరీక్ష రాయగా
- 691 ర్యాంక్ సాధించిన కౌశిక్



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర మండలం మర్లపాడు గ్రామ వాస్తవ్యులు పిఆర్ టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రేగళ్ల బ్రహ్మ రెడ్డి,సునీత దంపతుల కుమారుడు సాయి కౌశిక్ రెడ్డి విడుదల చేసిన ఆంధ్రప్రదేశ్ ఎంసెట్ పరీక్షా ఫలితాల్లో 691 ర్యాంక్ సాధించడం జరిగింది.అత్యుత్తమ ప్రతిభ చాటిన కౌశిక్ కు,తల్లిదండ్రులకు భరత్ విద్యా సంస్థల అధినేత విద్యాలతా వెంకటరెడ్డి, భరత్ ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, ఐఐటి డీన్ కటికల.రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అజీము,నాగరాజు,స్రవంతి,ఉమ,ఉపాధ్యాయ బృందం ,బంధు మిత్రులు అభినందించారు. కౌశిక్ రెడ్డి తెలంగాణ ఎంసెట్ లో 816 ర్యాంక్, జేఈఈ మెయిన్స్ లో 99.75 పర్సెంటయిల్ ఆల్ ఇండియా 4014 ర్యాంక్ జేఈఈఅడ్వాన్స్ లో ఆల్ ఇండియా 13,700 ర్యాంక్ సాధించడం జరిగింది.

# అక్రమాల నిగ్గు తేల్చాలి

- జిల్లా మంత్రి తుమ్మలను కలిసిన సిపిఎం బృందం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ పేరుతో చోటుచేసుకున్న అక్రమాలపై చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారితో ఈ సమస్యపైన పార్టీ ప్రతినిధి బృందం చర్చించింది. గత ప్రభుత్వ హయాంలో జీవో నెంబర్ 59 ని పక్కదారి పట్టించే విధంగా అక్రమ పద్ధతిలో అనేకమంది క్రమబద్ధీకరణ చేస్తున్నారని వారన్నారు. తక్షణమే క్రమబద్ధీకరణ లిస్టును సమగ్ర రీ వెరిఫికేషన్ చేసి తప్పులకు పాల్పడిన వాళ్లపై చర్యలు తీసుకోవాలని అక్రమ క్రమబద్ధీకరణకు పాల్పడిన వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంలో ఈ తప్పులు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ పార్టీ చెప్పిందని, ఎన్నికల తర్వాత ఒకరిద్దరిపై మాత్రమే చర్యలు తీసుకొని ఈ సమస్యను పక్కకు నెట్టేసినట్టుగా ప్రజలు భావిస్తున్నారని వారన్నారు. తక్షణమే ప్రతి దరఖాస్తు రీ వెరిపై చేయాలన్నారు.ఎలాంటి నిర్మాణాలు లేని ప్రభుత్వ భూముల్లోనూ ఎప్పటినుంచో నిర్మాణాలున్నట్లు చూపించి, విలువైన భూములను కొందరు వ్యక్తులకు ధారాదత్తం



చేశారన్నారు. గతంలో నగరంలో పేదలు గుడిసెలు వేసుకుంటే ఆ స్థానాలను ఖాళీ చేయించారని, తిరిగి అదే స్థానాలలో కొందరు పెద్దలకు ఈ జీవో అడ్డుపెట్టి ఆ స్థలాలను అప్పజెప్పారని వారు విమర్శించారు. ఇల్లు లేకపోయినా ఉన్నట్టు చూపిన వాటిని సాటిలైట్ మ్యాప్ ద్వారా పరిశీలించాలని వారన్నారు. అక్రమార్కులపై చర్యలు తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలుపుకోవాలన్నారు. నగర సమీపాన ఉన్న శివాయిగూడెం పువ్వాడ ఉదయ్‌కుమార్ నగర్లో అనేకమంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తే వారిని బెదిరించి వారి దగ్గరున్న పట్టాలు తీసుకొని వాటిని కూడా కొందరు వ్యక్తులు అమ్ముకున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని అక్కడ నివాసం ఉంటున్న పేదలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వైవిక్రమ్ జిల్లా కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, ఎస్. నవీన్ రెడ్డి దొంగల తిరుపతిరావు, 3 టౌన్ పార్టీ కార్యదర్శి భూక్య శ్రీనివాస్, 2 టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య...



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఒక వరమని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. బుధవారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 16 మంది లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఆడపిల్లల్నికన్నతల్లి దండ్రుల ఆర్థిక కష్టాలను తీర్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమానికి పెద్దపీట వేసి ఆరు గ్యారంటీలు అమలు చేస్తూ కళ్యాణ లక్ష్మీ పథకాన్ని రాష్ట్రంలో గొప్పగా అమలు చేస్తున్నారని,పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలకు రూపకల్పన చేసి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అమలు చేస్తున్న బంగారు తెలంగాణ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ కాంగ్రెస్ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి, గార్ల మండల ఎంపీపీ బట్టు నాగరాజు, జడ్పిటిసి జటోత్ ఝాన్సీ లక్ష్మి, గా తాసిల్దార్ కె రవీందర్ ఎంపీడీవో మంగమ్మ డిప్యూటీ తాసిల్దార్ సుధాకర్, లబ్ధిదారులు, ఇల్లందు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# పాఠశాలలు ప్రారంభం

**మొదటిరోజు 520 మంది హాజరు**



**గుండాల, కెరటం న్యూస్ ప్రతినిధి:** మండల వ్యాప్తంగా ప్రభుత్వ స్కూల్స్ 52 ఉండగా 2009 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా, కేవలం 500 మంది హాజరయ్యారు. మొదటిరోజు అన్ని స్కూళ్లకు ఉపాధ్యాయులు హాజరయ్యారు. స్కూల్ హెచ్ఎంస్ బడికి వచ్చిన విద్యార్థులందరికీ మొదటి రోజే పుస్తకాలు స్కూల్ యూనిఫామ్ అందించారు. మండల కేంద్రంలోని హైస్కూల్లో విద్యార్థులకు ఎంపీపీ ముక్తి సత్యం, ఎంపీడీవో సత్యనారాయణ, హై స్కూల్ హెచ్ఎం పార్వతమ్మ, యుపిఎస్ హెచ్ఎం నారాయణమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ ముత్తి సత్యం మాట్లాడుతూ .. ప్రైవేట్ స్కూళ్ల కంటే ప్రభుత్వ స్కూల్లో ఈసారి మంచి ఉత్తీర్ణత సాధించారని అన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే అనుకున్న గోల్ సాధించవచ్చు అని విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు మొదటి రోజే స్కూల్ యూనిఫామ్, బుక్స్ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వం హయాంలో స్కూల్స్ ప్రారంభమై ఆరు నెలలు గడిచినా స్కూల్ యూనిఫామ్ రాలేదని, సరిపడ బుక్స్ రాలేదని చాలా స్కూళ్ల నుండి నాకు కంప్లీట్ చేసిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.